



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ బసంత్‌కుమార్

జిల్లాలో వేగవంతంగా రీసర్వే

కలెక్టర్ బసంత్ కుమార్

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

జిల్లాలో వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం కింద రీసర్వే పనులను సకాలంలో వేగవంతంగా చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ వివరించారు. గురువారం విజయవాడ సిసిఎల్ఎ కార్యాలయం నుంచి వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు మరియు భూ రక్ష పథకం, రీసర్వే, మ్యుటేషన్స్ తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్‌లతో సిసిఎల్ఎ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.సాయి ప్రసాద్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పుట్టపర్తి కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ బసంత్ కుమార్, జాయింట్ కలెక్టర్ చేతన్, డిఆర్ఒ కొండయ్య, సర్వే ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ రామకష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకంలో భాగంగా రీసర్వే కోసం రెండవ విడతలో 28 గ్రామాలను ఎంపిక చేయగా, రెండు గ్రామాల్లో 13వ నోటిఫికేషన్ విడుదల చేసినట్లు చెప్పారు. 23 గ్రామాల్లో గ్రౌండ్ టు థింగ్ ప్రక్రియ, మరో ఐదు గ్రామాల్లో లైక్టోరైజేషన్ ప్రక్రియను చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాలో మొదటి విడుతలో 26 గ్రామాల్లో రీసర్వే పూర్తి అయ్యాయని తెలిపారు.

సుస్థిర సమగ్ర అభివద్ధి లక్ష్యాలను సాధించండి

విజయవాడ నుంచి గురువారం స్థిరమైన అభివద్ధి లక్ష్యాలు (ఎస్‌డిజిగోల్స్), ఆరోగ్యం మరియు స్త్రీ శిశు సంక్షేమం, వివిధ ప్రభుత్వ పథకాలు అమలు, స్కూలు ఎడ్యుకేషన్, పిఆర్, ఆర్‌డి తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్‌లతో చీఫ్ సెక్రటరీ డా॥జవహర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. పుట్టపర్తి కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ బసంత్ కుమార్, డిఆర్ఒ కొండయ్య, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల జీవన ప్రమాణాలను అభివద్ధి పరచడానికి సుస్థిర సమగ్రాభివద్ధి లక్ష్యాలను సాధించాలని అధికారులను ఆదేశించారు. రక్తహీనత లోపం ఉన్న గర్భిణుల ఆరోగ్య పరిస్థితులపై ప్రత్యేక దష్టి పెట్టాలని, వారికి సరైన పోషకాహారం అందించాలన్నారు. బాల్య వివాహాలు ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలుంటాయని ప్రజల్లో విస్తత అవగాహన కల్పించాలన్నారు. మనబడి నాడు నేడు పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతన జిల్లాలో న్యూట్రిషనల్ హ్యాబిటేషన్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో మిగిలిన ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాల అమలును సజావుగా చేపడతామన్నారు. తదనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో బాల్య వివాహాలను అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకం కింద జిల్లాకు కేటాయించిన లక్ష్యాన్ని చేరుకునేందుకు కషి చేయాలని డ్వామా అధికారులను ఆదేశించారు. సుస్థిర సమగ్రాభివద్ధి లక్ష్యాలను పూర్తిస్థాయిలో చేరుకునేందుకు సంబంధిత శాఖల అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

కౌలు రైతులకు ఏదీ గుర్తింపు..!



ప్రభుత్వం కౌలు రైతులకు అండగా ఉంటామని ప్రకటనలు చేస్తోంది. వారి కోసం సిసిఆర్‌సి కార్డు (కౌలు గుర్తింపు కార్డులు) ఇవ్వాలని నిర్ణయించింది. కౌలు కార్డులు ఇవ్వడం మొక్కుబడిగానే ఉంటోంది. అవి ఉన్నా కౌలు రైతుకు దక్కుతున్న ప్రయోజనం నామమాత్రంగానే ఉంటోంది. కనీసం పంటరుణాలు ఇచ్చిన దాఖలు కూడా నామమాత్రంగానే ఉన్నాయి. దీంతో కౌలు రైతులు ప్రభుత్వ సాయానికి దూరం అవుతున్నారు. అటు పంటలు అందక ఇటు ప్రభుత్వ సాయం అందక కౌలు రైతులు రెండు విధాలా నష్టాన్ని చవిచూస్తున్నారు.

- అందని పంట రుణాలు
- ప్రభుత్వం నుంచి సాయం కరువు
- కష్టాలను చవిచూస్తున్న కౌలు రైతులు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

అనంతపురం, సత్యసాయి రెండు జిల్లాల పరిధిలోనూ కౌలు రైతులు ఉన్నారు. అనంతపురం జిల్లాలో 2657 సిసిఆర్‌సి కార్డులు ఇచ్చారు. సత్యసాయి జిల్లా పరిధిలో కేవలం 523 మాత్రమే ఇచ్చారు. ఒక్క అనంతపురం జిల్లా పరిధిలోనే సుమారు లక్ష మంది వరకు కౌలు రైతులు ఉంటారన్నది రైతు సంఘాల అంచనా. నల్లరేగడి నేలలున్నా ఉరవకొండ, కణేకల్, బొమ్మనహాల్, విడపనకల్లు, వజ్రకరువూరు తదితర మండలాల్లో కౌలు రైతుల సంఖ్య గణనీయంగా ఉంది. ఈ ప్రాంతాల్లో కౌలు గుర్తింపు కార్డులు మంజూరు చూసినా నామమాత్రంగానే ఉంటోంది. ఇచ్చిన కౌలు గుర్తింపు కార్డుల్లోనూ అత్యధికంగా దేవాదాయ భూముల్లో సాగు చేసుకుంటున్న వారికే అధికంగా ఉంది. ప్రయివేటుగా రైతుల వద్ద కౌలుకు తీసుకుని పంటలు సాగు చేసుకునే రైతులకు మొక్కుబడిగానే కౌలు గుర్తింపు కార్డులిచ్చారు.

ప్రభుత్వం ద్వారా అందే ప్రయోజనం శూన్యమే...

ప్రభుత్వం కౌలు రైతులకు గుర్తింపు కార్డులు మంజూరు చేసింది కాని, దాని వలన కౌలు రైతుకు సబ్సిడీ విత్తనాలుగాని, పంటరుణంగాని అందుతున్న దాఖలాల్లేవు. పంటనష్టపోయిన సమయంలోనూ ఆ రైతులకు పరిహారం అందటం లేదు. అయితే ఈ గుర్తింపు కార్డు ఉండి రుణభారంతో చనిపోయిన రైతుకుటుంబాలకు మాత్రం పరిహారం అందుతోంది. కౌలు రైతు బతికుండగా అందిన సాయం శూన్యమనే చెప్పాలి. ఉరవకొండ మండలంలోని ముష్టూరులో గతేడాది జులై నెలలో రామాంజినేయులు అనే కౌలు రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈయనకు గుర్తింపు కార్డు ఉండటంతో ఆ కుటుంబానికి పరిహారం అందింది. అయితే ఆ రైతు పంట సాగు చేసుకునే సమయంలో మాత్రం ప్రభుత్వం పరంగా అందిన సాయం శూన్యమనే చెప్పాలి. ఇలా కౌలు రైతులు గుర్తింపునకు నోచుకున్నా పంట సాగుకు అవసరమైన సాయం ప్రభుత్వం వైపు నుంచి అందటం లేదన్న ఆరోపణలున్నాయి.

ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకారం అందివ్వాలి

బాలరంగయ్య, ఎపి కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి.

ప్రభుత్వం గుర్తింపు కార్డులు అందరికీ ఇవ్వటం లేదు. ఇచ్చిన వారికి కూడా అందుతున్న సాయం ఏమీ ఉండటం లేదు. పంటరుణాల్లేవు, సబ్సిడీ విత్తనాల్లేవు.. మొత్తం పెట్టుబడులు అంతా బయట అప్పుల చేసి తెచ్చి పెడుతున్నారు. పంటలు చేతికందకపోతే రుణభారం అధికమై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ప్రభుత్వం కౌలు రైతులను పూర్తి స్థాయిలో ఆదుకోవాలి.

సౌకర్యాలు కల్పిస్తే వ్యాపారాలు ప్రారంభిస్తాం

కమిషనర్ వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-హిందూపురం



మున్సిపల్ కమిషనర్‌కు వినతిని ఇస్తున్న వ్యాపారులు

పురపాలక సంఘ వారు నూతనంగా నిర్మాణం చేసిన వాణిజ్య సముదాయంలో వ్యాపారులకు, ప్రజలకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పిస్తే తమ వ్యాపారాలను ప్రారంభిస్తామని వ్యాపారులు చెప్పారు. ఈ మేరకు గురువారం స్థానిక మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావును వాణిజ్య సముదాయ భవనాల వ్యాపారులు, పూల వ్యాపారులు విడివిడిగా కలిసి వినతులు ఇచ్చారు.' ప్రస్తుతం మార్కెట్ ముందు తోపుడు బండ్ల వ్యాపారులతో పాటు కూరగాయాల వ్యాపారులు మార్కెట్ దారిని ఆక్రమించుకుని దుకాణాలు ఏర్పాటు చేసుకోవడంతో తాము ఇంత వరకు నూతన మార్కెట్‌లో వ్యాపారాలు ప్రారంభిచలేక పోతున్నామన్నారు. సెక్యూరిటీ ఏర్పాటు చేయాలని, ప్రత్యేక స్వీపర్లను నియమించి ఎప్పటికప్పుడు మార్కెట్‌ను శుభ్రం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన కమిషనర్ ఇప్పటికే సెక్యూరిటీ, స్వీపర్ల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. మరో వారంలోగా అన్ని సమస్యలు పరిష్కరిస్తామని, వ్యాపారులందరు తమ వ్యాపారాలను మార్కెట్‌లో నిర్వహణ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిమ్మకాల రాము తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా పూల వ్యాపారులు తమకు ఎ బ్లాక్ కింద భాగంలో స్థలాన్ని కేటాయిస్తే తాము వ్యాపారాలు చేస్తామని, ప్రస్తుతం కేటాయిస్తున్న ప్రాంతంలో సరైన సౌకర్యం లేదని, దీనిపై పరిశీలన చేసి, ఎ బ్లాక్ కింద భాగంలో స్థలం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూల వ్యాపారుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఆస్తులను పరిరక్షించండి

పజాశక్తి-హిందూపురం



కమిషనర్‌కు వినతిని ఇస్తున్న వైస్ ఛైర్మన్, కౌన్సిలర్లు

హిందూపురం పురపాలక సంఘ వ్యాప్తంగా ఉన్నా మున్సిపల్ రిజర్వు స్థలాను గుర్తించి, వాటిని పరిరక్షించాలని మున్సిపల్ వైస్ ఛైర్మన్ బలరామిరెడ్డి, పలువురు కౌన్సిలర్లు, అధికార పార్టీకి చెందిన నాయకులు కోరారు. ఈ మేరకు వారు గురువారం స్థానిక మున్సిపల్ కమిషనర్ డాక్టర్ వెంకటేశ్వరరావును కలిసి ఆధారాలతో సహా వినతిని సమర్పించారు. సర్వే 425-1లో రాజరాజేశ్వరి కాలోనిలో 5 ఎకరాల్లో లే అవుట్ వేసి ప్లాట్లను విక్రయించారన్నారు. ఇందులో పురపాలక సంఘానికి చెందిన మున్సిపల్ రిజర్వు స్థలం 25 సెంట్లు ఉందన్నారు. దీనిని గతంలో 120 సైట్లు వేసి ఇప్పుడు 129 సైట్లు చేసి విక్రయించారన్నారు. పురపాలక సంఘానికి చెందిన 25 సెంట్లలలో 9 సైట్లు వేసి కబ్జా దారులు అమ్మకాలు చేపట్టారన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి, కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలన్నారు. దీంతో పాటు పురపాలక సంఘ వ్యాప్తంగా కొంత మంది మున్సిపల్ రిజర్వు స్థలలాను, రోడ్లను ఆక్రమించుకుని భవనాలు నిర్మించుకున్నారని వాటిపై సైతం సమగ్ర విచారణ జరిపి, కబ్జాదారులపై చర్యలు తీసుకుని, మున్సిపల్ ఆస్తులను రక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శివ, ఆసీఫ్, రామచంద్ర, ఇర్షాద్, వైసిపి నాయకులు దాదు, డాక్టర్ బాషా, నాగరాజు, చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

సిఒపై చర్యలు తీసుకోండి

ప్రజావక్తి-హిందూపురం



కమిషనర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న మెప్మా ఆర్‌పిలు

హిందూపురం పురపాలక సంఘంలోని మెప్మా విభాగంలో పని చేస్తున్న సిఒ మురళీకృష్ణ పెద్ద ఎత్తున అవినీతి పాల్పడ్డారని అధికారులు విచారణ చేసి ఆయనపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఆర్‌పిలు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు గురువారం స్థానిక మున్సిపల్ కమిషనర్ కార్యాలయం ముందు ఆందోళన చేసి, కమిషనర్ డాక్టర్ వెంకటేశ్వరరావుకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మెప్మా విభాగంలో పనిచేస్తున్న సిఒ మురళీకృష్ణ మోడల్ కాలనీలోని శ్రీసాయి వికలాంగుల సంఘంలో మొత్తం తన కుటుంబ సభ్యులను పెట్టుకొని పేదలకు రావాల్సిన ఆసరా పొదుపు సొమ్ము మొత్తం రూ. 2.30 లక్షలు స్వాహా చేశారని ఆరోపించారు. దీంతో పాటు ఆయన చూస్తున్న సమాఖ్యల్లో సైతం బినామి పేర్లతో రుణాలు తీసుకున్నారని ఆరోపించారు. ఈ విషయంపై ఎవరైనా ప్రశ్నిస్తే తనకు రాజకీయ అండదండలు ఉన్నాయని బెదరిస్తున్నారన్నారు. ఆయన వైఖరిపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలన్నారు. వీరికి ఎఐటియూసి నాయకులు మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో మెప్మా ఆర్పీల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఆసియా, యూనియన్ అధ్యక్షురాలు నాగలక్ష్మి, కోశాధికారి అయిషా, సహాయ కార్యదర్శి దెబోరా రాణి, ఉపాధ్యక్షులు అక్కమ్మ, అలివేలమ్మ, నారాయణమ్మ, లలిత, ముద్దమ్మ, మంజుల, నవ్య, సుమతీ, స్వప్న, శాంత, ఉషారాణి, సుజాత, మమత, నాగమణి, మేరీ, రాధిక, దిల్షాద్, భ్రమరాంబ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతికి సొంతూళ్లకు వెళ్లాలంటే ఇబ్బందులే...

అద్దె బస్సుల్లో అధిక ఛార్జీలు వసూలు చేస్తున్న ఆర్టీసీ

ప్రజాశక్తి-కదిరి అర్బన్

సంక్రాంతి పండుగకు సొంత గ్రామాలకు వెళ్లటానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లిన వారు సంక్రాంతి పండుగ సందర్భంగా తిరిగి సొంత ఊరికి రావాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనాల్సిన పరిస్థితి ఏర్పడింది. విద్యార్థులకు సైతం ఇబ్బందులు తప్పలేదు. సుదూర ప్రాంతాల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు, జీవన ఉపాధి కోసం ఇతర ప్రదేశాలలో కూలి పనులు చేసుకుంటున్న వారు పండుగలు వస్తే సొంత గ్రామాలకు వెళ్లాలంటే తల ప్రాణం తోకకు వస్తుందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రవాణా ఛార్జీలు రెట్టింపు అవటంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. ఆర్టీసీ శాఖ తన అద్దె బస్సులలో ఎక్కువ శాతం చార్జీలు వసూలు చేస్తోందని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. అద్దె బస్సులలో ఐదు రూపాయలనుంచి పది రూపాయలు వరకు ఎక్కువ వసూలు చేస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. సొంత గ్రామాలకు వెళ్లాలనుకుంటున్న ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గ పరిధిలోని తలుపుల, నంబులపూలకుంట, గాండ్లపెంట, నల్లచెరువు, తనకల్లు, ఆమడగూరు, నల్లమాడ మండలాల మారుమూల గ్రామాలకు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పండుగల సమయంలో ఆర్టీసీ వారు అదనపు బస్సులు నడిపినట్లయితే ప్రయాణికులకు ఇలాంటి ఇబ్బందులు ఉండవని వ్యాఖ్యానిస్తున్నారు.

కేసులతో బెదిరిస్తే భయపడం..

కదిరి టౌన్ : అక్రమ కేసులతో భయపెట్టాలని చూస్తే బెదిరేది లేదని భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా నాయకురాలు కృష్ణవేణి అన్నారు. కదిరి పట్టణంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఆపార్టీ మహిళా మోర్చా నాయకురాలు కృష్ణవేణి, అబీద, బాబా మాట్లాడుతూ హిందూపూర్ పార్లమెంటు బిజెపి జిల్లా అధ్యక్షుడు వజ్ర భాస్కర్ రెడ్డి తమను నమ్మించి మోసం చేశారని ఆరోపించారు. గతంలో వైసిపిలో పనిచేస్తున్న తాము వజ్రభాస్కర్‌రెడ్డిని నమ్మి బిజెపి కార్యక్రమాల్లో చురుగ్గా పనిచేశామన్నారు. వజ్ర భాస్కర్ రెడ్డి చెప్పిన వెంటనే పేద మహిళలు అని చూడకుండా పోలీసులు తమపై కేసు నమోదు చేయడం బాధాకరమన్నారు. వజ్ర భాస్కర్ రెడ్డి కేసులు పెట్టి తమను భయభ్రాంతులకు గురి చేస్తే భయపడే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. వజ్రభాస్కర్ రెడ్డి ఆఫీస్ ముందు నిరాహార దీక్షకైనా వెనుకాడబోమని హెచ్చరించారు. ఈ విషయంపై పార్టీ నాయకత్వం దృష్టి సారించి తమకు న్యాయం చేయాలని కోరారు.

రాంబాబు కాలనీకి దారి కల్పించండి

సోమందేపల్లి : మండల కేంద్రంలోని రాంబాబు కాలనీకి దారి కల్పించాలని కోరుతూ స్థానికులు గురువారం ఆందోళనకు దిగారు. వీరి ఆందోళకు సిపిఐ డివిజన్ కార్యదర్శి శ్రీరాములు మద్దతు ఇచ్చారు. ఈసందర్భంగా స్థానికులు మాట్లాడుతూ రాంబాబు కాలనీకి వెళ్లే రహదారి స్థలాన్ని కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొనుగోలు చేసి కాలనీలోకి వెళ్లకుండా కంచె ఏర్పాటు చేస్తున్నారన్నారు. పేద ప్రజల నిస్సహాయతను అదునుగా చేసుకుని కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆ స్థలాన్ని కొని దారిలేకుండా చేస్తున్నారని దీనికి అధికారులు వత్తాసు పలుకుతున్నారని విమర్శించారు. అధికారులు వెంటనే స్పందించి రాంబాబు కాలనీకి దారి ఏర్పాటు చేయాలని లేని పక్షంలో తహశీల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక రాంబాబు కాలనీవాసులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలు

పుట్టపర్తి అర్బన్ : మన సంస్కృతి, సాంప్రదాయాలు కొనసాగించడానికే ముందుగా సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించామని టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ తెలిపారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని దుర్గమ్మ గుడి సమీపంలో ఆయన ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఇందులో 55 మంది పాల్గొన్నారు. ఇందులో ప్రతిభ కనపర్చిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. మొదటి బహుమతిగా ఎంపికైన శోభారాణికి గ్రైండరు, రెండవ బహుమతిగా ధరణికి మిక్సీ, మూడవ బహుమతి సాయిలీలకి గ్యాస్ స్టవ్ పంపిణీ చేశారు. మిగతా మహిళలకు ప్రోత్సాహక బహుమతులుగా చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సామకోటి ఆదినారాయణ మాట్లాడుతూ మహిళలను ప్రోత్సహించడానికే ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణేతలుగా వాణి, మాధవి వ్యవహరించగా, టిడిపి నాయకులు రాజగోపాల్, రామ్మోహన్, బేకరీ నాయుడు, సాయి, షామీర్, నజీర్ భాష తదితరులు పాల్గొన్నారు.

అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

హిందూపురం : ప్రతి నిరుద్యోగి అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ షేక్ మహమ్మద్ ఇక్బాల్ సూచించారు. ఆంధ్రప్రదేశ్ డిపార్ట్మెంట్ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ వారి ఆధ్వర్యంలో పట్టణంలోని మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో గురువారం మెగా జాబ్‌మేళా నిర్వహించారు. ఈ మేళాను ఎమ్మెల్సీ ఇక్బాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు చదువు తగ్గ ఉద్యోగం రాలేదని ఏ ఒక్కరు నిరాశ చెందకుండా అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సూచించారు. నేడు ప్రభుత్వ రంగంతో పాటు ప్రవేటు రంగాల్లో నిరుద్యోగులకు మంచి అవకాశాలు కల్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక శిక్షణ ఇచ్చి, ప్రభుత్వం తరపున జాబ్ మేళా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారన్నారు. దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇంద్రజ, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌ఘనీ, స్కిల్ డెవలప్‌మెంట్ అధికారులు, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

మడకశిర : అనుమానాస్పద స్థితిలో ఉన్న గుర్తుతెలియని వ్యక్తి మతదేహాన్ని స్థానికులు గుర్తించారు. మండల పరిధిలోని కోడిగాని పల్లి -పాపసానపల్లి గ్రామాల నడుమ అర్ధాంతరంగా నిర్మించి వదిలేసిన హంద్రీనీవా సాగునీరు బ్రిడ్జి కింద గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ కావటంతో స్థానిక సిఐ సురేష్ బాబు, ఎస్ఐ నాగేంద్రప్ప ఘటన స్థలానికి చేరుకొని ఆరా తీశారు. మృతుడి వయస్సు 50 సంవత్సరాలు పైబడి ఉంటుందని పోలీసులు అంచనా వేశారు. మృతదేహం ఒంటిపై గళ్ళ ఎర్రచొక్కా, నల్లటి ప్యాంటు ఉంది.

రబీ పంటలకు ఈక్రాప్ చేయించుకోండి

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్



వేరుశనగ పంటను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ రమణారెడ్డి, వ్యవసాయాధికారులు

రబీలో రైతులు సాగుచేసిన పంటలకు తప్పని సరిగా ఈక్రాప్ బుకింగ్ చేయించుకోవాలని వ్యవసాయ శాఖ సలహామండలి జిల్లా ఛైర్మన్ రమణారెడ్డి, ఎడిఎ క్రిష్ణయ్య సూచించారు. గురువారం మండల పరిధిలోని దర్శినమల రైతు భరోసా కేంద్రం పరిధిలో రైతులు సాగు చేసిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిఎం కిసాన్ పథకానికి సంబంధించి ఇకెవైసి చేయించకోని రైతులు చేయించుకోవాలన్నారు. అదేవిధంగా సున్నా వడ్డీ రుణాల కోసం ప్రతి రైతు సంవత్సర కాలంలోనే రుణాలు రెన్యూవల్ చేసుకోవాలన్నారు. పంటలకు కావాల్సిన వివిధ రకాల ఎరువులు ఆయా ఆర్‌బికెల్లోనే లభిస్తున్నాయని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వేరుశనగ సాగుచేసే రైతులు జిప్సం తప్పనిసరిగా వేయాలన్నారు. పంటల్లో చీడపీడల నివారణ కోసం సంబంధిత రైతు భరోసా కేంద్రాలను సంప్రదించి పురుగు మందులు వాడాలన్నారు. ప్రభుత్వం పంటలకు సంబంధించి తెగుళ్లు, ఇతరత్రా పథకాల గురించి తెలుసుకునేందుకు 155251 నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం తెలుసుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం ఎడిఎలు సనావుల్లా, విద్యావతి, ఎఒ చెన్నవీరాస్వామి, రైతుభరోసా అధికారులు, గ్రామరైతులు పాల్గొన్నారు.

టీడీపీ గెలుపునకు కృషి చేయాలి

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్



నారా లోకేష్‌ను కలిసిన ధర్మవరం టిడిపి నాయకులు

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపిని గెలిపించుకునేందుకు సైనికుల్లా పని చేయాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సూచించినట్లు ధర్మవరం నాయకులు తెలిపారు. ఈమేరకు గురువారం హైదరాబాద్‌లో నారా లోకేష్‌ను ఆయన నివాసంలో టిడిపి నాయకులు దేవరకొండ రామకృష్ణ, సాకే కుళ్లాయప్ప, సాకే కాశప్ప, రజక శ్రీరాములు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా ధర్మవరంలో కబ్జాలు, ఏళ్ల నుంచి ఉంటున్న ఇళ్లను ఖాళీ చేయాలని బెదిరిస్తున్నారనే విషయాలను నారా లోకేష్‌కు వివరించారు. ఇందుకు లోకేష్ స్పందిస్తూ రానున్న కాలం టిడిపిదే అని అప్పుడు ప్రతి ఒక్కరి సమస్యలు పరిష్కరిద్దామని చెప్పినట్టు తెలిపారు. అంతేగాకుండా త్వరలో తాను చేపట్టనున్న పాదయాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చినట్లు తెలిపారు.

రైళ్లల్లో మరింత గస్తీ పెంచుతాం..

చోరీలకు పాల్పడే దొంగ అరెస్టు : జీఆర్‌పీ సిఐ నాగరాజు

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్



నిందితుడి వివరాలు వెల్లడిస్తున్న రైల్వే జీఆర్పీ పోలీసులు

రైళ్లలో ఎలాంటి నేరాలు జరగకుండా మరింత గస్తీ పెంచుతామని రైల్వే జీఆర్పే సీఐ నాగరాజు తెలిపారు. ఈమేరకు గురువారం ధర్మవరం రైల్వేస్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కర్నాటక రాష్ట్రం యాదగిరి తాలూకా మలార్ గ్రామానికి చెందిన ఉమేష్‌స్వామి అలియాస్ ఉమేష్ బెంగుళూరు ఉంటూ చిన్న చిన్న దొంగతనాలు చేస్తుండేవాడు. అయితే 2021 నుంచి రైళ్లల్లో దొంగతనాలు చేయడం మొదలుపెట్టాడు. ప్రధానంగా ఉద్యాన్, కాచిగూడ, తిరుపతి స్పెషల్ రైళ్లల్లో ఎక్కువగా దొంగతనాలకు పాల్పడ్డాడు. ఈ క్రమంలో రైల్వే ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు గురువారం ధర్మవరం రైల్వే జీఆర్పీ సీఐ నాగరాజు, అనంతపురం జీఆర్పీ ఎఫ్ఎస్ఐ పి.విజయకుమార్, హిందూపురం రైల్వే ఎస్ఐ బాలాజీనాయర్ ధర్మవరం ఎస్ఐ రోహిత్, హెడ్ కానిస్టేబుళ్లు రాజశేఖర్‌రెడ్డి, మణ్యుతానందరెడ్డి, ఎర్రస్వామి, శ్రీనివాసులు గిరి, సోములు ధర్మవరం రైల్వేస్టేషన్‌లో గస్తీ నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా తిరుగున్న ఉమేష్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా పలు విషయాలు బయటపడినట్లు తెలిపారు. దీంతో నిందితుడి నుంచి రూ.3.53 లక్షల విలువజేసే బంగారం, రూ.10,499 విలువజేసే స్యామ్ సంగ్ మె రిటైల్, రూ.2500 లేడీస్ వాచ్‌లు స్వాధీనం చేసుకుని కేసునమోదు చేసుకుని గుంతకల్లు రైల్వేకోర్టుకు తరలించినట్లు సీఐ తెలిపారు.

వృథాగా తాగునీరు

నంబులపూలకుంట : మండల కేంద్రంలోని ఆర్‌బికె వద్ద తాగునీటి పైప్‌లైన్ పగిలిపోయి నీరు వృథా అవుతోంది. 15 రోజుల నుంచి పరిస్థితి ఇలాగే ఉన్నా అధికారులు, పాలకులు పట్టించుకోవటం లేదు. ఈ ప్రాంతమీదుగానే సచివాలయానికి ఉద్యోగులు వెళుతుంటారు. వీరికి తాగునీటి వృథా కన్పించడం లేదా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. సంబందిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సౌత్ జోన్ పోటీలకు ఆదర్శ పాఠశాల విద్యార్థులు

పుట్టపర్తి రూరల్: విజయవాడలో జరిగిన సీనియర్ షూటింగ్ బాల్ పోటీలలో పాల్గొని ప్రతిభ కనబరిచిన తమ పాఠశాల విద్యార్థులు సౌత్ జోన్ పోటీలకు ఎంపికైనట్లు స్థానిక ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ రమేష్ బాబు తెలిపారు. ఇటీవల పుట్టపర్తి మండల పరిధిలోని జగరాజు పల్లి ఆదర్శ పాఠశాల నుండి పలువురు విద్యార్థులు విజయవాడలో జరిగే పోటీలకు ఎంపికయ్యారు. వారికి గురువారం నిర్వహించిన పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచినందుకు బాలుర భాగంలో మధు ,జహీర్ ఖాన్, బాలికల విభాగంలో అనిత, చందన సౌత్‌జోన్ పోటీలకు ఎంపికైనట్లు వారు తెలిపారు. వీరి ఎంపిక పట్ల షూటింగ్ బాల్ జిల్లా కార్యదర్శి నాగరాజు, పీడీ అజీమ్‌బాషా, కళాశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

పద్మశాలీయ బహుత్తమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

ధర్మవరం టౌన్ : పద్మశాలీయ బహుత్తమ సంఘం రూపొందించిన నూతన క్యాలెండర్‌ను సంఘం అధ్యక్షుడు జక్కా చిన్న శింగరయ్య ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని మార్కండేయస్వామి ఆలయంలో ఆవిష్కరించారు. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

'ఉషోదయ'లో సంక్రాంతి సంబరాలు

ధర్మవరం టౌన్ : పట్టణ సమీపంలోని కొత్తపేటలో ఉన్న ఉషోదయ ఇంగ్లీషు మీడియ పాఠశాలలో గురువారం సంక్రాంతి సంబరాలను కన్నుల పండువగా నిర్వహించారు. ఇందులో భాగంగా పాఠశాల ఆవరణలో రంగురంగుల ముగ్గులు వేశారు. ఆ ముగ్గుల్లో రకరకాల పూలతో, గొబ్బెమ్మలు పెట్టారు. అనంతరం భోగిమంటలు, పాలపొంగులతో అందంగా అలంకరించారు. విద్యార్థినులు సంప్రదాయ దుస్తుల్లో అలరించారు. పోటీల్లో మెదటి బహుమతి సీనియర్ విభాగంలో జ్యోత్స్న, కార్తీక, జూనియర్ విభాగంలో కుసా, మౌక్షిత, ద్వితీయ బహుమతి సీనియర్ విభాగంలో జ్యోత్స్న, రూపా, జూనియర్ విభాగంలో త్రివేణి, లక్ష్మీదేవి, తృతీయ బహుమతి సీనియర్ విభాగంలో చైతన్య, సాల్మాన్‌బాషా, జూనియర్ విభాగంలో షర్మిల, కీర్తికి పాఠశాల కరస్పాండెంట్ చాంద్‌బాషా, డైరెక్టర్ పోలా ప్రభాకర్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు సక్రమంగా అందించండి

కొత్తచెరువు : నిత్యావసర సరుకులను ప్రజలకు చౌక ధాన్యపు డీలర్లు సక్రమంగా అందించాలని శ్రీ సత్య సాయి జిల్లా సివిల్ సప్లై డిఎం అశ్విత నారాయణ నాయక్ ఆదేశించారు. గురువారం కొత్తచెరువులోని బుక్కపట్నం రోడ్డు వద్ద ఉన్న 3వ చౌకధరల దుకాణాన్ని ఆయన తనిఖీ చేశారు. ప్రజలకు స్కేల్ పైన తూకాలు సక్రమంగా ఇస్తున్నారా లేదా అని పరిశీలించారు. కందిబేడల నాణ్యతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దార్ భాస్కర్ రెడ్డి, రెవెన్యూ అధికారులు నవీన్ నాయక్, డీలర్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్‌పి షాపుల తనిఖీ

పెనుకొండ : నగర పంచాయతీ పరిధిలోని మంగాపురం,వెంకటరెడ్డి పల్లి గ్రామాలలోని చౌకధరల దుకానాలను పెనుకొండ సబ్‌కలెక్టర్ కార్తీక్ గురువారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా స్టాకు వివరాలు, సరుకుల పంపిణీ విధానం తదితర వాటిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ పౌర సరఫరాల ఉప తహశీల్దార్ ప్రభావతి, సిబ్బంది పాల్గొన్నారు.


తనిఖీ చేస్తున్న సబ్‌కలెక్టర్

వైసిపి టౌన్ కన్వీనర్‌గా భాస్కర్

కొత్తచెరువు : .వైసిపి కొత్తచెరువు టౌన్ కన్వీనర్‌గా తనను ఎంపిక చేసినట్లు ఉత్తర్వులు వెలువడ్డాయని ముద్దల భాస్కర్ తెలిపారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుండి పనిచేస్తున్న తనను గుర్తించి పదవి ఇవ్వడం పట్ల పుట్టపర్తి శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డికి, నాయకులకు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎంపికైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోండి

పుట్టపర్తి రూరల్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణాసంస్థలో డీజిల్ మెకానిక్ ,ఎలక్ట్రీషియన్, పోస్టుల కొరకు దరఖాస్తు చేసుకుని 2022 - 23 సంవత్సరానికి ఎంపికైన అభ్యర్థులు తమ వివరాలను తెలుసుకొని దరఖాస్తు చేసుకోవాలని శ్రీ సత్య సాయి జిల్లా ప్రజా రవాణా అధికారి తెలిపారు. వివరాలను వెబ్‌సైట్‌లో పొందుపరిచామని లేదా డిపో నందు చూసుకోవాలని సూచించారు. 34 మంది డీజిల్ మెకానిక్స్, నలుగురు ఎలక్ట్రీషియన్స్ ఎంపికయ్యారన్నారు. వీరు తమ ఒరిజినల్ ధ్రువ పత్రాలతో కర్నూల్‌లోని జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కాలేజీలో ఈనెల 17న ఉదయం 9 గంటలకు హాజరుకావాలని కోరారు.

పొలంబడి ద్వారా వ్యవసాయ పరిజ్ఞానం

కదిరి టౌన్ : పొలంబడితో వ్యవసాయ పరిజ్ఞానం పొందాలని జిల్లా వ్యవసాయ అధికారి వైవి సుబ్బారావు, ఎడిఎ సత్యనారాయణ పేర్కొన్నారు. గురువారం ముదిగుబ్బ మండలం సానే వారి పల్లి లో నిర్వహించిన పొలంబడి కార్యక్రమం పై రైతులకు అవగాహన కల్పించారు . రైతు నాణ్యమైన ఉత్పత్తులు పండించాలని, నిర్ణయాత్మక శక్తిని పెంపొందించు కోవాలని కోరారు. గ్రూపు ధ్రువీకరణ ద్వారా పంటల ఉత్పత్తులకు అధిక ధరలు లభిస్తాయని చెప్పారు. రైతులు యాజమాన్య పద్ధతులు నేర్చుకొని వ్యవసాయం చేయాలని తెలిపారు. రైతులను గ్రూపులుగా విభజించి వేరుశనగ పంటలో పరిశీలించిన అంశాలను చార్టుల ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారిని సుమతి, లక్ష్మి నరసింహులు, మండలంలోని రైతులు, రైతు భరోసా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.


రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

వైసిపి మండల కమిటీ ఏర్పాటు

కొత్తచెరువు : వైసిపి మండల నూతన కమిటీని ఎంపిక చేశారు మండల కన్వీనర్‌గా నారేపల్లి జగన్మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా అజీజ్ శివారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మహేష్ రెడ్డి, లింగమయ్య, వెంకటేష్‌తో పాటు 30 మంది కమిటీ సభ్యులను ఎంపిక చేశారు ఈ ఎంపికకు సహరించిన ఎమ్మెల్యే డి శ్రీధర్ రెడ్డికి, జిల్లా అధ్యక్షులు శంకర్ నారాయణకు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

పెనుకొండ : పట్టణంలోని సీనియర్ సివిల్ జడ్జి ఛాంబర్‌లో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి ఎం. శంకర రావు 'ప్రజాశక్తి కోర్టు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నిజాన్ని నిర్భయంగా రాసే ప్రజాశక్తి దిన పత్రిక దినాదినాభివృద్ధి చెందాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజాశక్తి ఎడిషన్ మేనేజర్ వేణుగోపాల్, సిబ్బంది డి. నాగార్జున, రిపోర్టర్ కె. నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సీనియర్ సివిల్‌జడ్జి, ప్రజాశక్తి సిబ్బంది

దిష్టిబొమ్మల్లా టిడ్కో గృహాలు : పల్లె

పుట్టపర్తి అర్బన్ : సత్యసాయి జిల్లా వ్యాప్తంగా టిట్కో గృహాలు దిష్టిబొమ్మల్లా దర్శనమిస్తున్నాయని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన పార్టీ నాయకులతో కలసి గురువారం పట్టణ సమీపంలోని కర్నాటక నాగేపల్లి వద్ద నిర్మించిన టిట్కో గృహాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పల్లె మాట్లాడుతూ టిడిపి హయాంలో పుట్టపర్తి పట్టణంలో 1200 గృహాలు మంజూరు చేశామన్నారు. అందులో కొందరికి టిట్కో మంజూరు చేసి 90 శాతం పూర్తి చేశామన్నారు. అనంతరం జరిగిన ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన జగన్ వాటిని పూర్తి చేయలేదన్నారు. దీంతో అప్పటి ప్రభుత్వం కోట్లాది రూపాయలతో నిర్మించిన గృహాలు దిష్టిబొమ్మల్లా దర్శనమిస్తున్నాయన్నారు. మూడున్నర ఏళ్ల దాటినా జగనన్న కాలనీలు పూర్తికాలేదని విమర్శించారు. ఏ ప్రభుత్వమైనా అధికారంలోకి వచ్చిన తర్వాత పథకాలను పూర్తి చేయాలే తప్ప వివక్ష చూపరాదన్నారు. ఇప్పటికైనా టిట్కో గృహాలను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బెస్త చలపతి, నాయకులు మహమ్మద్ రఫీ, రాజప్ప, ప్రభాకర్, జయప్రకాష్, అమ్మినేని కేశవ నాయుడు తదితరులు పాల్గొన్నారు.


వృథాగా ఉన్న టిడ్కో గృహాలను పరిశీలిస్తున్న నాయకులు

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

నల్లచెరువు : ప్రజా సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా వైసిపి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే సిద్దారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని కె.పూలకుంట, దామావాండ్లపల్లి తదితర గ్రామాలలో గురువారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కదిరి ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయనకు ఆయా గ్రామాల ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాసంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రతిపక్ష పార్టీలు చేసే విమర్శలను ప్రతి ఒక్కరు తిప్పి కొట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రమణారెడ్డి, సర్పంచి యూసుఫ్, ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రమణ, రాజప్ప, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం : ఎలాంటి అవినీతి లేకుండా ఇంటింటికి సంక్షేమ పథకాలు అందిస్తు పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి వై ఎస్.జగన్మోహన్ రెడ్డికి మరో సారి అవకాశం ఇవ్వాలని ఎమ్మెల్సీ ఇక్బాల్ ప్రజలను కోరారు. పట్టణంలోని 25వ వార్డు సచివాలయ పరిధిలో గురువారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వార్డులో గడప గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌ఘనీ, వైస్ చైర్మన్ జబివుల్లా, పలువురు కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



సంక్షేమ పథకాల గురించి వివరించే కరపత్రాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సిద్ధారెడ్డి, ఎమ్మెల్సీ ఇక్బాల్

కోడి పందేలు నిర్వహిస్తే చర్యలు

గాండ్లపెంట : మండలంలో కోడిపందేలు, పేకాట ఇతర అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ మల్లిఖార్జున హెచ్చరించారు. గురువారం మండల పరిధిలోని మల్లమీదపల్లి, సామనబైలు, కోటూరు తదితర గ్రామాల ప్రజలకు పోలీసులు అవగాహన కల్పించారు. సంక్రాంతి సందర్భంగా కోడి పందేలు, పేకాట ఆడితే కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో జమేదారు రామయ్య, శ్రీనివాసులు, భాస్కర్ రాజు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

బుక్కపట్నం : సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామాలలో కోడిపందేలు నిర్వహించిన పేకాట కేంద్రాలు ఏర్పాటుచేసిన కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ నరసింహుడు హెచ్చరించారు. గురువారం మండల పరిధిలోని చంద్రాయునిపల్లి, సిద్ధరాంపురం, గునిపల్లి తదితర గ్రామాల్లో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. 30 యాక్ట్ అమలులో ఉన్నందున ప్రజలు సంక్రాంతి పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు.

కొత్తచెరువు : కొత్తచెరువు సర్కిల్ పరిధిలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఎక్కడైనా కోడి పందేలు, జూదాలు ఆడితే కఠిన చర్యలు తప్పవని పుట్టపర్తి రూరల్ సిఐ జయ నాయక్ తెలిపారు. సర్కిల్ పరిధిలోని కొత్తచెరువు, బుక్కపట్నం, పుట్టపర్తి రూరల్ మండలాల్లో 30యాక్ట్ అమలులో ఉన్నందున గతంలో కోడి పందేలు, జూదాలు ఆడిన వారిని గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ వెంకట్ రెడ్డి ఎదుట బైండోవర్ చేశారు. గ్రామాల్లో జూదాలాడితే సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తచెరువు ఎస్ఐ లింగన్న, ఎఎస్ఐ ఇక్బాల్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

ఓబుల దేవర చెరువు : సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందేలు నిషేధించామని నల్లమాట సిఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. సర్కిల్ పరిధిలోని నల్లమాడ, ఓ.డి చెరువు, అమడగూరు మండలాలలో ఎవరైనా కోడిపందేలు నిర్వహించినా, వారికి సహకరించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కల్తీ ఆహార పదార్థాలు విక్రయిస్తే చర్యలు

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం పురపాలక సంఘ వ్యాప్తంగా ఉన్న హోటళ్లు, రెస్టారెంట్లు, చికెన్ కబాబ్, గోబి సెంటర్లలో కల్తీ ఆహార పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆహార భద్రత అధికారిణి పి.తస్లీమ్ హెచ్చరించారు. గురు వారం పట్టణంలో పలు హోటళ్లను, నూనె వ్యాపార దుకాణాలను తనికీ చేశారు. రైల్వే రోడ్డులో సుల్తాన్ ఫ్యామిలీ రెస్టారెంట్ నిర్వహకులు కబాబ్ కోసం వినియోగిస్తున్న నూనె ప్రభుత్వం విధించిన టిపిసి రీడింగ్ 25శాతం మించడంతో వారిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. హిందూపురం బస్టాండ్ సమీపంలోని తినుబండారాలలో భారీ రంగు వేసి విక్రయిస్తున్న చికెన్‌ను ధ్వంసం చేశామన్నారు.


నూనె నాణ్యత పరిశీలిస్తున్న అధికారిణి

అల్ట్రా విజన్ జనరల్ క్లినిక్ ప్రారంభం


పుట్టపర్తి రూరల్: ప్రజలకు ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందించడమే అల్ట్రా విజన్ ప్రథమ లక్ష్యమని డాక్టర్ బొగ్గు సురేష్ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం సత్యమ్మ గుడి సర్కిల్‌లో అల్ట్రా విజన్ ఆస్పత్రి భవనంలో ఏర్పాటు చేసిన అల్ట్రా జనరల్ క్లినిక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ బొగ్గు సురేశ్ మాట్లాడుతూ దుద్దుకుంట ఫౌండేషన్ సహకారంతో అల్ట్రా విజన్ ఆస్పత్రిలో ప్రతి రోజూ మధ్యాహ్నం వరకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. దీనికి తోడు జనరల్ చికిత్సలు నిర్వహించే ఆసుపత్రి కూడా ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కొత్తగా ప్రారంభించిన అల్ట్రా జనరల్ క్లినిక్‌లో సాయంత్రం 5 గంటల నుంచి డాక్టర్ అశ్వర్థకుమార్ అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో పుడా చైర్‌పర్సన్ లక్ష్మి నరసమ్మ, మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబుళపతి, వైస్‌చైర్మన్ మాతంగి తిప్పన్న, కౌన్సిలర్లు చెరువు భాస్కర్‌రెడ్డి, సూర్యగౌడ, సిఎం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.


ఆసుపత్రిని ప్రారంభిస్తున్న దృశ్యం

చీకటి జీవోలను భోగిమంటల్లో దహనం చేయండి

ప్రజాశక్తి - కదిరి టౌన్

రాష్ట్ర ప్రభుత్వం అసంబద్ధంగా అక్రమంగా తీసుకొచ్చిన జీవో నెంబర్ 1 ప్రతులను భోగిమంటల్లో వేసి కాల్చాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జికందికుంట వెంకటప్రసాద్ టిడిపి శ్రేణులకు పిలుపునిచ్చారు. పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కందికుంట మాట్లాడుతూ ఈనెల 18న టిడిపి వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ఆర్య వైశ్యుల కళ్యాణ మంటపం లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రతిపక్షాలు ప్రభుత్వ తప్పులను ఎత్తిచూపుతూ ప్రజల్లోకి వెళుతుండడంతో అది చూసి ఓర్చుకోలేని వైసిపి ప్రభుత్వం చీకటి జీవోను విడుదల చేసి ఎమర్జెన్సీ పాలనను కొనసాగిస్తుందని విమర్శించారు. ఈ సమావేశంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, తనకల్లు మాజీ మండల కన్వీనర్ శంకర్, నాయకులు నాగేంద్రప్రసాద్, గంగరాజు తదితరులు పాల్గొన్నారు



సమావేశంలో మాట్లాడుతున్న 'కందికుంట'

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి : టిడిపి

ఓబుల దేవర చెరువు : చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని ఇనుగులూరు పంచాయతీలోని గ్రామాలలో నిర్వహించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సంక్షేమ పథకాల పేరుతో పేదలపై పన్నుల భారం మోపి రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ జయచంద్ర, ప్రధాన కార్యదర్శి సుధాకర్, పుట్టపర్తి నియోజకవర్గ మైనార్టీ ప్రధాన కార్యదర్శి పొగాకు షబ్బీర్‌బాషా, చాంద్‌బాషా, నాగేంద్ర, షాను, డ్రైవర్ అబ్బులు తదితరులు పాల్గొన్నారు...

ధర్మవరం టౌన్ : రాష్ట్రంలో సైకో పాలనను అంతమొందించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని టిడిపి నాయకులు పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని 15వ వార్డులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరించడంతోపాటు పెరిగిన ధరలను వివరించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చాక విపరీతమైన ధరలు, వివిధ రకాల పన్నులు విధుస్తున్నారన్నారు. దీంతో పేదవాడి జీవనం భారంగా మారిందన్నారు. కావున రానున్న ఎన్నికల్లో టిడిపికి ఓట్లు వేసి చంద్రబాబును సిఎం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కమతం కాటమయ్య, ఫణికుమార్, బోయ రవిచంద్ర, చింతపులుసు పెద్దన్న, నాగూర్‌హుస్సేన్, అత్తార్ రహీం, కేశగాళ్ల శ్రీనివాసులు, నారాయణస్వామి, కరెంటు అది, ఉస్మాన్, మాబు, తదితరులు పాల్గొన్నారు.


నిరసన ప్రదర్శన చేస్తున్న పల్లె, తదితరులు


పార్టీ నాయకులతో 'గుండుమల' తదితరులు

అమరాపురం : టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమనిటిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి పేర్కొన్నారు. మండలంలోని గురువారం నిర్వహించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గణేష్, మాజీ మండల కన్వీనర్ శివ రుద్రప్ప, నాయకులు రత్నమ్మ నరసింహామూర్తి, కృష్ణమూర్తి, మీనాక్షి, రఘుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శనీయుడు స్వామి వివేకానంద


బహుమతులు ప్రదానం చేస్తున్న అధ్యాపకులు


కదిరిలో నివాళి అర్పిస్తున్న అధికారులు

ధర్మవరం టౌన్ : యువతీ, యువకులకు వివేకానందుడు ఆదర్శప్రాయుడని యోగా అసోసియేషన్ అధ్యక్షులు గాజుల సోమేశ్వరరెడ్డి అన్నారు. గురువారం జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక సాంస్కృతిక మండలిలో యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానందుడు దీరాదత్తుడు, ధైర్యశాలి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక మండలి ప్రెసిడెంట్ సత్రశాల ప్రసన్నకుమార్, వైస్ ప్రసిడెంట్ తిరుమలేష్, ఉప కార్యదర్శి ఈశ్వరయ్య, కోశాధికారి కట్టా రవికుమార్, సభ్యులు దాసరి రామన్న, సుబ్బయ్యశెట్టి, నాయుడు, దాసరి శ్రీన, టీచర్ నాగరాజు, కాటంరెడ్డి పాల్గొన్నారు. అలాగే స్థానిక సత్యకృప మహిళా కళాశాలలో జాతీయ యువజన దినోత్సవాలను ఘనంగా జరుకున్నారు. ఇందులో భాగంగా వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థినులకు వ్యాసరచన పోటీలు, ఎలక్ట్రిషియన్స్ తదితర పోటీలను నిర్వహించి విజేతలకు కళాశాల కరస్పాండెంట్ డోలా పెద్దిరెడ్డి బహుమతులు అందజేశారు.

కొత్తచెరువు : స్థానిక శాఖ గ్రంథాలయంలో, నాలుగు రోడ్ల కూడలిలో, నెహ్రూ విగ్రహం వద్ద గురువారం వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఆయన చిత్రపటానికి గ్రంథాలయ అధికారి కె జయరాం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్ సాంబయ్య, వెంకటరమణప్ప, వెంకటప్ప, సుబ్రహ్మణ్యం, రాఘవ, అటెండర్ మునీరు తదితరులు పాల్గొన్నారు.

కదిరి టౌన్ : స్వామి వివేకానంద బాటలో నడుద్దామని పలువురు కోరారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా కదిరి పట్టణంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు బాబ్జాన్ , ఎస్సీ సెల్ నాయకులు రాజశేఖర్ బాబు, తెలుగు యువత నియోజవర్గ అధ్యక్షుడు కొమ్మినేనిగంగయ్య నాయుడు తెలుగుదేశం పార్టీ టౌన్ ప్రెసిడెంట్ డైమండ్ ఇర్ఫాన్, తెలుగు యువత మండల అధ్యక్షులు హరి , కావడి ప్రవీణ్ కుమార్ , రాజశేఖర్ , భార్గవ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

బుక్కపట్నం : మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యువజన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నేటి తరం యువత వివేకానందుని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలమనేరు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వెంకటేష్, ఎన్ఎస్ఎస్ చంద్రమోహన్, అధ్యాపకులు రంగనాయకులు , పీడీ వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి అర్బన్ : స్వామి వివేకానంద బోధనలు యువతకు స్ఫూర్తిదాయకమని తెలుగు యువత రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి అంబులెన్స్ రమేష్ పేర్కొన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని ప్రశాంతి గ్రామ్‌లో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, బళ్లారి సుధాకర్, రాకేష్, మురళి తదితరులు పాల్గొన్నారు.